క్లుప్తంగా

ఆర్థికసాయం



కొడకండ్ల: ఆపదలో ఉన్న స్నేహితురాలికి తమ వంతుగా సాయం అందించి స్నేహబంధాన్ని చాటుకున్నారు మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 2001–02 పదో తరగతి బ్యాచ్ మిత్రులు. తమ మిత్రురాలైన మదిపెద్ది హైమావతి కుమార్తె ఆశ్రిత అనారోగ్యం బారిన పడటంతో హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించాల్సి వచ్చింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమెకు తమవంతు చేయూత నివ్వాలనే లక్ష్యంతో మిత్రులంతా కలిసి రూ.10 వేల సాయం సోమవారం అందజేశారు. గుంటుక శ్రీకాంత్, బొమ్మరబోయిన కృష్ణ, చెరుకు జనార్దన్‌లు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో..

దేవరుప్పుల: మండలంలోని గొల్లపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్ట ఎల్లయ్య బోనాల ఉత్సవాల తోపులాటలో ప్రమాదవశాత్తు కిందపడి ఆస్పత్రి పాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. తీగల వెంకన్న, కాసారపు ధర్మారెడ్డి, ఓడపల్లి రవి, బోనగిరి యాకస్వామి తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం



బచ్చన్నపేట: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుమని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ఇటీవల పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన కోట వినోద్‌ను శాలువాలతో సన్మానించి మాట్లాడారు. నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం

రఘునాథపల్లి: లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి సేవలు విస్తృతం చేస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం లయన్స్ క్లబ్ కోశాధికారి కోళ్ల రాజుగౌడ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. క్లబ్ పూర్వ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్, రహీంపాషా, శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు



జఫర్‌గఢ్: మండలంలోని రేగడితండా గ్రామ శివారులోని మా ఇల్లు ప్రజాధరణ అనాథ ఆశ్రమంలో బజ్జూరి సుధీర్ అనూష దంపతుల కుమారుడు శ్వేతన్ పుట్టిన రోజు వేడుకలను అనాథ పిల్లల నడుమ ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథ పిల్లలకు ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించారు. కార్యక్రమంలో బజ్జూరి చలమయ్య, సరళ, శ్రీధర్, సుకృత, భారతమ్మ, పరమేష్, రాజు, పవన్ పాల్గొన్నారు.

సంతాపం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన తాటికొండ యాదయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. కాగా, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకుని యాదయ్య మృతదేహంపై పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. బేతి జయపాల్‌రెడ్డి, ఎడమ కట్టమల్లు, బేతి రాంచంద్రారెడ్డి, బర్మ మల్లేశం, మేకల మల్లేశ్, మారపాక రాములు, గౌరయ్య, పెద్ద పురం, వెంకటయ్య, సత్యం, సంపత్ ఉన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడాలి

దేవరుప్పుల: ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామీణ వైద్యులు ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడాలని ఎస్సై ఊర సృజన్‌కుమార సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ఎస్సైని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా, మండల అధ్యక్షులు పసునూరి సత్యనారాయణ, మేకపోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘం ఉపాధ్యక్షుడు గుండు సుధాకర్, కార్యదర్శి సాధు రఘునాథ్ రెడ్డి, కోశాధికారి తీగల సత్యనారాయణ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

పాలకుర్తి: మండలంలోని ముత్తారం గ్రామంలో కాముల్లెల్లి, కొంరయ్యల వద్ద అక్రమంగా నిల్వచేసిన 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని ఎస్సై లింగారెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు వారి ఇళ్లను తనిఖీ చేయగా పీడీఎస్ బియ్యం లభ్యమైమయ్యాయన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం, నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై చెప్పారు.

జనగామ: బహుమతులు ప్రదానం చేస్తున్న బాలభారతి నిర్వాహకులు



జనగామ: నృత్యం చేస్తున్న చిన్నారులు



వేషధారణలో చిన్నారులు







ఘనంగా శ్రీకృష్ణాష్టమి

సాక్షి నెట్‌వర్క్: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, పలు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ చూసినా బాలగోపాలుల సందడి కనిపించింది. గోపిక, కృష్ణులు తారంగమాడుతూ, ఉట్టి కొడుతూ అలరించారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్‌రోడ్డు ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో త్రిపురారి రామకృష్ణ సిద్ధాంతి, భగీరథమ్మ జ్ఞాపకార్థం బాలభారతి వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులతో పాటు, సంవత్సరం, రెండు సంవత్సరాల చిన్నారులు కృష్ణ, గోపిక వేషధారణలో వేడుకల్లో ఆకర్షణగా నిలిచారు. పాటలు, పద్యాలు, శ్లోకాలు, గోపికా కృష్ణులు, నాట్య రవళులతో అందంగా అలంకరించిన వేదిక పులకరించిపోయింది. బాలభారతి నిర్వాహకుడు త్రిపురారి సూర్య ప్రసాద్ మాట్లాడుతూ సుమారు 15 ఏళ్లకు పైగా చిన్నారుల్లోని ప్రతిభను ప్రోత్సహించడానికి తమ సంస్థ ద్వారా వేడుకలను నిర్వహిస్తూ బహుమతులు అందజేస్తున్నామన్నారు. అనంతరం ఏకశిల పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇందిరా ఉపేందర్‌రెడ్డి జ్ఞాపికతో సత్కరించారు. విజేతలుగా నిలిచిన ఏకశిల పబ్లిక్ స్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులకు శ్రీకృష్ణుడి చిత్రంతో ఉన్న జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు మాధవి, త్రిపురారి శశితేజ సౌమ్య, తల్లిదండ్రులు భాస్కర్, కిరణ్, ప్రసాద్ న్యాయ నిర్ణేతలు వ్యవహరించగా, గాయని బుధారపు లావణ్య తన గాత్రంతో అలరింపజేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఓంసాయి గార్డెన్‌లో శ్రీమత్ భగవద్గీతాశ్రమం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు కన్నులపండువగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, చిన్నారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.



జనగామ: ఓంసాయి గార్డెన్‌లో..



కొడకండ్ల: శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో కేజీబీవీ విద్యార్థినులు



జనగామ: బాణాపురం హనుమాన్ ఆలయంలో ఉట్టి కొడుతున్న మార్వాడీలు



జనగామ రూరల్: శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూజ చేస్తున్న యాదవ సంఘం నాయకులు



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



జనగామ: గీతాశ్రమంలో పూజలు చేస్తున్న భక్తులు



బచ్చన్నపేట: బండనాగారంలో దేవతల వేషధారణలో యువకులు



జఫర్‌గఢ్: కూనూర్ అంగన్‌వాడీ కేంద్రంలో..



బచ్చన్నపేటలో..



లింగాలఘణపురం: బండ్లగూడెంలో చిన్నారుల వేషధారణలతో ఊరేగింపు



రఘునాథపల్లి: అంగన్‌వాడీ కేంద్రంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: 6వ అంగన్‌వాడీ సెంటర్‌లో..



తరిగొప్పుల: అక్కరాజుపల్లిలో..



జనగామ: న్యూ వేవ్‌కిడ్జ్ స్కూల్‌లో..



జనగామ: సత్రం కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో..



దేవరుప్పుల: అంగన్‌వాడీ కేంద్రంలో..

అనుమతులు తప్పనిసరి



మాట్లాడుతున్న ఎస్సై లింగారెడ్డి

పాలకుర్తి టౌన్: నవరాత్రి ఉత్సవాలకు గణేశ్ మండప నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై లింగారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గణేశ్ మండపాలను రోడ్డుపై ఏర్పాటు చేయకూడదన్నారు. రోడ్డుపై ఏర్పాటు చేస్తే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. డీజే సౌండ్ సిస్టంకు అనుమతి లేదని చెప్పారు. పోలీసు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు.

పర్యటన విజయవంతం

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పర్యటన విజయవంతానికి సహకరించిన ప్రజలు, నాయకులు, అభిమానులకు మాజీ సర్పంచ్, ఆలయ చైర్మన్ కేశిరెడ్డి ప్రత్యూష, బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీపతిపల్లిలో సోమవారం వారు మాట్లాడారు. గతేడాది కొండా మురళి విష్ణుదుర్గామాతను దర్శించుకుని బంగారు ఆభరణాలు చేయిస్తానని ఇచ్చిన హామీలో భాగంగా ఆదివారం ఆలయానికి వచ్చి బహూకరించి వెళ్లడం జరిగిందన్నారు. రాజకీయాలకతీతంగా అందరూ సహకరించడం సంతోషకరమన్నారు.

'రాజకీయకక్షతోనే తప్పుడు కేసులు'



మాట్లాడుతున్న రాజు

తరిగొప్పుల: రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టడం జరుగుతుందని, ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి హుందాగా వ్యవహరించాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు సాయిల్ల రాజు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నాలు చేయడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి కలుగుతుందన్న ఇంటలిజెన్స్ నివేదిక అధారంగా పల్లాపై తప్పుడు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. హైడ్రా చర్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. తమకు కేసులు కొత్తేమి కాదని తెలంగాణ ఉద్యమ సమయంలోనే ఎన్నో కేసులు నమోదు కావడం జరిగిందని ఇప్పటికైనా సీఎం రేవంతర్‌రెడ్డి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. సమావేశంలో ఇరుమల్ల శ్రావణ్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న రవీందర్

చిల్పూరు: ఇంజనీరింగ్ సమస్యల పరిష్కారం కోసం రైల్వే మజ్దూర్ యూనియన్ సెప్టెంబర్ 3న సికింద్రాబాద్ డీఆర్‌ఎం కార్యాలయం ఎదుట తలపెట్టిన ట్రాక్‌మెన్ యుద్ధభేరీ మహా ధర్నాను జయప్రదం చేయాలని యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్ పిలుపునిచ్చారు. మండలంలోని నష్కల్ రైల్వే స్టేషన్ వద్ద సోమవారం ఆయన ఇంజనీరింగ్ కార్మికులతో మాట్లాడారు. రైల్వేలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు పనిభారంతో అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. పనిభారం తగ్గించాలని, సకాలంలో సేఫ్టీ గేర్స్ అందించాలని, ట్రాక్‌మెన్‌ల సంక్షేమం కోసం పాటుపడాలని, ఇంజనీరింగ్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న 22 సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, ఏడీఎస్ సీసీఎస్ ప్రసిడెంట్ చిలుక స్వామి, సెక్రెటరీలు రాజేందర్, యుగందర్, ఎలెందర్, కుమారస్వామి, కర్ణచారి, ప్రభాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

కృష్ణస్వామి ఆశయాల సాధనకు పాటుపడాలి



నివాళులర్పిస్తున్న ముదిరాజ్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: సంఘసంస్కర్త, సమాజ సేవకుడు కృష్ణస్వామి ముదిరాజ్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని శివునిపల్లి మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ బూర్ల శంకర్ అన్నారు. మండలంలోని శివునిపల్లిలో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల యాదగిరి ఆధ్వర్యంలో కృష్ణస్వామి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముదిరాజ్ నాయకులు కొండ వేణు, పిట్టల సుమన్, నీల శివలింగం, రాకేష్, అజయ్, నాగరాజు, రమేష్, హర్షవర్ధన్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న రాంచంద్రారెడ్డి

జనగామ రూరల్: ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రాంచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి అధ్యక్షతన పార్టీ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ప్రతి బూత్‌లో 200 మంది సభ్యతం చేయాలన్నారు. ఇందులో అన్ని వర్గాల ప్రజలను చేర్చుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల సభ్యం టార్గెట్ నిర్ణయించినట్లు చెప్పారు. కోంతం శ్రీనివాస్ కేవీఎల్‌ఎన్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, ఉడుగుల రమేష్, రామ్మోహన్‌రెడ్డి ,సొద రమేష్, దుబ్బ రాజేశేఖర్, హరిశ్చంద్ర గుప్త, రాజు నాయక్, అనిల్ పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయంలో భక్తుల సందడి



క్యూలో బారులుదీరిన భక్తులు

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం సెలవు దినం కావడంతో భక్తుల అధిక సంఖ్యలో రావడంతో సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. స్వామి వారి దర్శనం కోసం క్యూలో బారులుదీరారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

బచ్చన్నపేట: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామని మండలంలోని తమ్మడపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సౌజన్య అన్నారు. సోమవారం తమ్మడపల్లిలో పారిశుధ్య పనులను చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్వరాల బారిన పడిన వారి ఇళ్ల చుట్టూ క్లోరినేషన్ చేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కారోబార్ నాగయ్య, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయంలో పూజలు



మండలంలోని కొడవటూర్ గ్రామంలోని సిద్ధేశ్వరాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాస మూడో సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. అలాగే సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేపట్టారు. ఈఓ చిందం వంశీ, ప్రధాన పూజారి ఓం నమశివాయ, శ్రీనివాస్, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

అధ్వానంగా రోడ్డు




మండలంలోని శివునిపల్లి 6వ వార్డులో ఏళ్ల తరబడి అధ్వాన రోడ్డు, అస్తవ్యస్త డ్రెయినేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పదేళ్ల క్రితం మిషన్ భగీరథలో భాగంగా పైపులు వేసేందుకు రోడ్లను తవ్విన అధికారులు తిరిగి వాటికి మరమ్మతు చేయించలేదు. దాంతో పదేళ్లుగా గుంతలరోడ్డుతో వర్షపునీరు ఇళ్లముందు నిలుస్తోంది. దాంతో పందులు, దోమలకు నిలయాలుగా మారినా సంబంధిత అధికారులకు పట్టడం లేదు. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రశ్నించాల్సిన అధికారి పేరు : శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి
ఫోన్‌నంబర్ : 8374516716

జాతీయ రహదారిపై బారికేడ్ల ఏర్పాటు



బారికేడ్లు ఏర్పాటు చేయిస్తున్న సీఐ వేణు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ శివారు పల్లగుట్ట క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం స్థానిక సీఐ జి.వేణు ఆధ్వర్యంలో సోమవారం ఎనిమిది బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై పల్లగుట్ట క్రాస్‌రోడ్డు వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రయాణికుల అవగాహన కోసం బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎాడ్ కానిస్టేబుల్ మగ్దుమ్, కానిస్టేబుల్స్ కుమార్, రవికుమార్, గోవిందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

T. CHANDRA RUSHI, ADVOCATE & NOTARY

సేవలు అభినందనీయం



ఏఈఓ శ్రావణిని సన్మానిస్తున్న రైతులు

పాలకుర్తి: మండలంలో ఏఈఓ శ్రావణి అందించిన సేవలు అభినందనీయమని రైతులు అన్నారు. ఈ మేరకు సోమవారం ఈరవెన్ను రైతు వేదికలో తాటికొండకు బదిలీ అయిన శ్రావణిని రైతులు ఘనంగా సన్మానించి ఆమె స్థానంలో వచ్చిన దీపక్‌కు స్వాగతం పలికారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి సత్తిరెడ్డి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, నాయకులు ఏదునూరి మదార్, ఆనంతుల వెంకటేశ్వర్లు, అనుములు రమేశ్, పొన్నాల రవి, తుడుసు మల్లేష్, ఎల్లస్వామి, గాదరి ఇస్తారి, కొనకటి ఎల్లయ్య, సోమయ్య పాల్గొన్నారు.